## నిట్‌లో సాంస్కృతిక వారసత్వ వేడుకలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 17 : వరంగల్ నిట్‌లో భారతీయ శాస్త్రీయ సంగీతం, సాంస్కృతిక వారసత్వ వేడుకలను గురువారం నిర్వహించారు. ప్రముఖ ఫ్లూటిస్ట్ పండిట్ అజయ్ ప్రసన్న, తబలా విద్వాంసుడు అభిషేక్ మిశ్రాతో కలిసి ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం సంగీత ఔత్సాహికులు, కళాభిమానులను ఆకర్షించింది. కార్యక్రమంలో విద్యార్థి సంక్షేమ శాఖ డీన్ ప్రొఫెసర్ డీ శ్రీనివాసాచార్య, అధ్యాపక సలహాదారు ప్రొఫెసర్ త్యాగేశ్ చంద్రన్ పాల్గొన్నారు.



నిట్‌లో శాస్త్రీయ సంగీత కార్యక్రమంలో పాల్గొన్న ఫ్లూటిస్ట్ పండిట్ అజయ్ ప్రసన్న, విద్యార్థులు

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Need an Accountant (1-2 years Experience) and Pharmacist (0-2years) for reputed Hospital in Hanamkonda. Cont: 7337222096.
NTW-322861

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

★ మీరు మీ గ్రామంలో 10th , ఇంటర్, డిగ్రీ, చదివి ఖాళీగా ఉన్నారా? ఈ అవకాశం మీసోసం. సంప్రదించండి।। సెల్: 6281277956
NTK-322140

కావలెను

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 7993700904, 9849610732, 9182915586.
NTW-315291

SURNAME CHANGE

I, LINGAMPALLY SURESH S/o LINGAMPALLY NAGARAJU Mother: LINGAMPALLY LALITHA. Spouse LINGAMPALLY SUREKHA R/o H.No. 1-4-382/6, Asra Colony, Nirmal-504106. India have Corrected our Spelling in Surname as LINGAMPELLY SURESH S/o LINGAMPELLY NAGARAJU, Mother: LINGAMPELLY LALITHA Spouse BIDARKOTA SUREKHA and Solemnly Declare . Passport No. E8387915

FLATS FOR SALE



★2 x 3 BHK Luxury Flats for Sale Behind Circuit House & Vikas Nagar, Road No. 11. Loan Facility Available. Cell: 7382332244, 7799320832
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలే..

- సీఎం కేసీఆర్ పాలనలోనే సమగ్రాభివృద్ధి
- సంక్షేమ పథకాలందిస్తున్న బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించి గెలిపించాలి
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి ఎర్రబెల్లి



కొండాపురంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, నవంబర్ 17 : 'కాంగ్రెస్ పాలనలో రైతులు నానా కష్టాలు పడ్డారు.. కరెంట్ సక్రమంగా రాక పంటలకు నీరందక నష్టపోయారు.. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని టీ-పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేస్తున్నారు..' అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. ఎన్నికలు సమీపించడంతో రేవంత్‌రెడ్డి బ్రోకర్ మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. శుక్రవారం పాలకుర్తి మండలం వావిలాల, కొండాపురం, దర్దేపల్లి, వల్మిడి, మంచుప్పుల, చెన్నూరు, విస్నూరు, దళిత కాలనీ, లక్ష్మీనారాయణపురంలో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రోడ్డు షోలు నిర్వహించి ఇంటింటా ప్రచారం చేశారు. ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఏం జరిగింది.. కాంగ్రెస్ 60 ఏళ్ల పాలనలో ఏం చేసిందని ప్రజలు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ నేతలు అబద్ధాలు చెప్పడంలో మొనగాళ్లని, వారి మాటలను ప్రజలు నమ్మొద్దని సూచించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతు బంధు పథకం అమలు కాదని, 24 గంటల కరెంటు కాస్తా మూడు గంటలు అవుతుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామానికి 100 ఇళ్లను మంజూరు చేస్తానన్నారు. ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

### ప్రజల మధ్య లేనివారికి ఓటేయొద్దు..

ఇవాళ ఇక్కడ.. రేపు ఎక్కడో తెలియని వాళ్లకు ఓటు వేయొద్దని మంత్రి ఎర్రబెల్లి ప్రజలను కోరారు. ప్రజల కోసమ పనిచేసే తాను అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా చెప్పుకునే వారికి ఈ ప్రాంతంపై కనీస అవగాహన ఉందా అని ప్రశ్నించారు. డబ్బులతో ఓటర్లను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారని, ఈ ఎన్నికల్లో ఓడిపోతే ఆమెరికాకు తిరిగి వెళ్లడం ఖాయమన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి చేస్తున్న తనను, తెలంగాణ రూపురేఖలు మార్చిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించి సీఎం కేసీఆర్‌కు అండగా నిలువాలని కోరారు.

### ఎర్రబెల్లిని గెలిపించాలి : తిరుపతిరెడ్డి

రేవంత్‌రెడ్డి దగాకోరు మాటలతో తనను మోసం చేశాడని ఇటీవలే బీఆర్ఎస్‌లో చేరిన ఎన్నారై ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గం నుంచి తనకు టికెట్ ఇస్తానని చెప్పి ఝాన్సీరెడ్డికి అమ్ముకున్నాడని ఆరోపించారు. త్వరలోనే రేవంత్‌రెడ్డి నిజస్వరూపాన్ని, ఝాన్సీరెడ్డి మోసాలను ప్రజలకు వెల్లడిస్తానని చెప్పారు. అభివృద్ధి కాముకుడైన ఎర్రబెల్లిని గెలిపించాలని ప్రజలను కోరారు. సమావేశంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, మండలాధ్యక్షుడు పసునూరి నవీన్ పాల్గొన్నారు.

### ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా ప్రజలకు సేవలు..

మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలుగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ద్వారా వృత్తి నైపుణ్యాలను పెంపొందించామని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇప్పించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం శిక్షణ అందించి జాబ్‌మేళాల్లో ఉద్యోగాలు ఇప్పించామన్నారు. వేలాది మందికి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించినట్లు ఎర్రబెల్లి వివరించారు. కరోనా సమయంలో ప్రజల మధ్య ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి నిత్యావసర వస్తువులు అందించామని తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గీసుగొండ, నవంబర్ 17 : చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ఊకల్ గ్రామంలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవులపల్లి శంకర్ (52) కొంతకాలంగా తాగుడుకు బానిసై ఇంట్లో గొడవ పడేవాడు. ఈ నెల 16న తాగిన మైకంలో ఇంట్లో ఉన్న విష గుళికలు మింగి వాంతులు చేసుకుంటుండగా గమనించిన కుటుంబసభ్యులు అతడిని 108 ద్వారా ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుడి కుమారుడు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



స్వాధీనం చేసుకున్న ఎండు గంజాయిని చూపిస్తున్న ఏసీపీ డేవిడ్‌రాజ్

## ఎండు గంజాయి పట్టివేత

మడికొండ, నవంబర్ 17 : ఎండు గంజాయిని పట్టుకున్న ఘటన మడికొండ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఏసీపీ డేవిడ్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం జీఆర్పీ, కాజీపేట ఆర్పీఎఫ్, మడికొండ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండ సెంటర్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, ఉత్తరప్రదేశ్‌కు చెందిన అల్తాఫ్ అమీన్, ఒడిషా రాష్ట్రానికి చెందిన తపన్‌పాణి పోలీసులను చూసి పారిపోతుండగా వెంబడించి పట్టుకున్నారు. వారి సంచులను తనిఖీ చేసి రూ.14,50,000 విలువైన 58కిలోల గంజాయిని పట్టుకుని వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరు ఎండు గంజాయిని ఒడిషాలో కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలించే క్రమంలో పట్టుబడినట్లు వెల్లడించారు.




జాతీయ సదస్సులో మాట్లాడుతున్న కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్

## కేయూ అభివృద్ధిలో లైఫ్ సైన్సెస్‌ది ప్రధాన భూమిక

### వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ రమేశ్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 17 : కేయూ అభివృద్ధి, న్యాక్ గ్రేడ్ సాధనలో లైఫ్ సైన్సెస్ విభాగాలు ప్రధాన భూమిక పోషించాయని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ బోటనీ విభాగాధిపతి జీ లక్ష్మీరెడ్డి అధ్యక్షతన 'రీసెంట్ అడ్వాన్స్‌డ్ ఇన్ బొటానికల్ రీసెర్చ్' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాక్, వేల్స్ యూనివర్సిటీ ప్రతినిధులు విశ్వవిద్యాలయ గ్రీన్ బెల్ట్‌ను అభినందించారన్నారు. హెర్బల్, బొటానికల్ గార్డెన్లను నిర్మించుకుందామని చెప్పారు. విశ్వవిద్యాలయాల పరిశోధనలు సమాజానికి ఉపయోగపడాలన్నారు. ఒప్పంద, పార్ట్‌టైం అధ్యాపకుల పరిశోధనలకు మంచి ఇండెక్స్ ఉందని కొనియాడారు. అనంతరం విభాగ పూర్వ విద్యార్థులు వార్షిక నివేదిక 'బొటానిక'ను ఆవిష్కరించారు. విశ్రాంత ఉప కులపతి ప్రొఫెసర్ విద్యావతి మాట్లాడుతూ.. బోటనీ విభాగంలో పరిశోధనలు విస్తృతం కావాలన్నారు. విశ్రాంత ప్రొఫెసర్, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ మాట్లాడుతూ.. వివిధ పథకాల ప్రతిపాదనలు జాతీయ సంస్థలకు అందించినట్లు తెలిపారు. సదస్సులో లక్నో సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ నవీన్ కుమార్ అరోరా కీలక ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎం రెడ్డి, సీ మనోహరాచారి, వీ తిరుపతయ్య, విశ్రాంత ఫ్యాకల్టీ సదానందం, ఎన్ రామస్వామి, కృష్ణారెడ్డి, సురేఖ, మహ్మద్ ముస్తఫా పాల్గొన్నారు.

## 'ప్రకృతి సంరక్షణ అందరి బాధ్యత'

హనుమకొండ సిటీ, నవంబర్ 17 : ప్రకృతి మానవుని పాలిట వరమని, కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ రామేశ్వరం అన్నారు. జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం లష్కర్ బజార్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవులు ఆధునిక పోకడలను అనుసరిస్తూ ప్రకృతిని ధ్వంసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతిని మించిన వైద్యుడు లేడన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుచుకున్న ఎల్కతుర్తి మోడల్ స్కూల్‌కు చెందిన హెచ్ లక్కీకి రూ. 3000, ధర్మసాగర్ మండలం మల్లకపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి డీ మాసనకు ద్వితీయ బహుమతిగా రూ.2000, కమలాపూర్ మండలం శనిగరం పాఠశాల విద్యార్థి ఎం రక్షితకు తృతీయ బహుమతిగా రూ. వెయ్యి నగదు అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రొఫెసన్ సత్యనారాయణ, గుణాత్మక విద్య జిల్లా కో ఆర్డినేటర్ అంబటి శ్రీనివాస్, జిల్లా సోషల్ ఫోరం బాధ్యులు మధుసూదన్‌రెడ్డి, సతీశ్, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి పాల్గొన్నారు. కాగా, ఈ 18న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రథమ బహుమతి గెలుచుకున్న లక్కీ హాజరుకానున్నాడు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న విశ్రాంత ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు